**తెలుగు కళాసమితి (న్యూజెర్సీ)**

**ఉగాది మినీ కథల పోటీలో**

**రు. 300 గెలుపొందిన రచన**



# త్రోటునే మొక్కలు

## ఉపద్రష్ట సాయి

భుజం మీది టవల్‌తో కళ్ళజోడు తుడుచుకుని ఒక్కొక్క బంగళా ముందు ఆగి ఇంటి నంబరు చూస్తూ నడుస్తున్నారు సోమయాజులుగారు. 69 అని ఒక బంగళా ముందుంటే, అరవై మూడు అని ఆ పక్క బంగళా ముందు నంబరుంది. 'ఏమిటో ఈ అడ్రసులు...' అనుకుంటూ మరో నాలుగు అడుగులు ముందుకు నడిచారు.

భానుమూర్తి, ఎమ్.టెక్. అని చిన్న నేమ్ ప్లేటుంది ఒక బంగళా గేటు మీద. ''అమ్మయ్య'' అనుకుంటూ గేటు తెరవబోతూ కుక్కలూ, గట్రా వుంటాయేమో అనుకుని ''బివేర్ ఆఫ్ డాగ్స్'' బోర్డుందా అని చూసుకుని గేటు తెరిచారు. ''భానుమూర్తిగారున్నారా...'' అడిగారు బయటికి వస్తున్న వ్యక్తిని.

''అయ్యగారున్నారండి, వెళ్ళండి...'' అంటూ వెళ్ళిపోయాడు అతను. సోమయాజులుగారికి అర్థమైంది, అతను నౌకరు అని.

అప్పుడు సమయం ఆరు గంటలు. శీతాకాలం కనుక చీకటిపడింది. కానీ గేటు దగ్గర గానీ, పోర్టికో దగ్గర గానీ దీపాలు వెలగడం లేదు. సోమయాజులు గారు పోర్టికో దాటి సింహద్వారం దగ్గరికి వచ్చి ఎవ్వరూ కనిపించకపోవడంతో




ఏప్రిల్ 12న కరీంనగర్ ఫిలిమ్ సొసైటీ ఆధ్వర్యాన జరిగిన స్మితా పాటిల్ చలన చిత్రోత్సవ సభలో ప్రసంగిస్తున్న డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీమతి సి.ఎస్.రామలక్ష్మి. వేదికపై శ్రీ రామేశం, డాక్టర్ గోపు లింగారెడ్డి, కె.దామోదరరెడ్డి, ఆర్.రాములు వున్నారు.

కాలింగ్ బెల్ నొక్కారు.

భానుమూర్తి స్వయంగా హాల్లో నుంచి వచ్చి సాదరంగా "రండి మేష్టారూ... ఒక్క ఫోను చేసుంటే కారు పంపించి వుండేవాడిని... పాపం ఎంతో శ్రమపడి వచ్చారు." అన్నాడు.

"ఇందులో శ్రమేముందోయ్.. అరవై మూడేళ్ళ జీవితంలో ఏ కష్టాన్నీ కష్ట మనుకోలేదు నేను. అయినా అభివృద్ధిలోకి వచ్చిన ఒక విద్యార్థిని చూడడానికి రావడం ఎవ్వరికీ శ్రమ అనిపించదు..." అన్నారు సోమయాజులుగారు.

"మీరు నా ఇంటికి రావడం నిజంగా నా అదృష్టం మేష్టారూ! ఒకనాటి మీ విద్యార్థిగా నేను జీవితంలో చాలా పైకి ఎదిగాను. వారం వారం ఒక్కొక్క గుమ్మం ఎక్కి భోంచేసి చదువుకు న్నాను. ఆనాటి మీ ఆదరణ, గురుత్వం నాకో మంచి దారిని చూపించింది మేష్టారు..." అంటున్నాడు భానుమూర్తి.

తన చిన్ననాటి విషయాలు మాట్లా డుకుంటూ భార్యను కేకవేశాడు. సుజాత వచ్చింది.

"మా మేష్టారి గురించి చెప్పానే... హి ఈజ్ దట్ గ్రేట్ టీచర్..." అని



పరిచయం చేశాడు భానుమూర్తి.

సుజాత గౌరవంగా నమస్కరించింది.

"మొదట కొంచెం 'జ్యూస్' పంపించు. డిన్నరు రెడీ చెయ్" పురమాయించాడు భానుమూర్తి.

"అవన్నీ వద్దోయ్... కాఫీ చాలు..." అన్నారు మేష్టారు.

"మంచి కాఫీ పంపించు... డిన్నర్ రెడీ చెయ్..." మళ్ళీ చెప్పాడు భానుమూర్తి.

మేష్టారు హాలుని పరిశీలించి చూశాడు. ఎంతో అందంగాఅలంకరించిన ఆ హాల్లో రంగు రంగుల కుండీలతో చక్కని 'ఇన్‌డోర్ ప్లాంట్స్' వున్నాయి.

"మొక్కలు చాలా అందంగా వున్నాయి భానుమూర్తీ! వీటికి ఎండ అక్కర్లేదా..." అడిగారు మేష్టారు.

"అక్కర్లేదు మేష్టారు. ఈ ఇండోర్ క్రోటన్స్, కొంచెం వెలుతురు తగిలేలా కిటికీల దగ్గర పెడితే చాలు. ముఖ్యంగా నాకు ఇవంటే ఇష్టం. మా ఆవిడ అప్పుడప్పుడు నీళ్ళుపోస్తుంది." అన్నాడు భానుమూర్తి.

ఆ మాటా, ఈ మాటా ఆడుతూ కాఫీ, డిన్నరు పూర్తిచేశారు సోమయాజులు గారు. డిన్నరైం తర్వాత

"అవునూ... మీ అమ్మాయిని పరిచయం చేశావు... మరి మీ అబ్బాయి ఏడీ..." అడిగారు మేష్టారు.

క్షణం తటపటాయించి "రండి మేష్టారూ" అంటూ మేడ మీదికి తీసుకెళ్ళాడు మేష్టార్ని భానుమూర్తి. తన బెడ్ రూం కర్టెను తొలగించాడు. పట్టె మంచం మీద కాళ్ళు చేతులూ ఊపుతూ చిన్న పాప ఆడుకుంటున్నాడు.

"చాలా అందంగా వున్నాడయ్యా... ఎన్నో నెల" అడిగారు మేష్టారు.

## రచయిత స్వపరిచయం



జననం: మద్రాసు 10-8-1950

స్వస్థలం: పర్లాకిమిడి

విద్యాభ్యాసం: మద్రాసు. బి.కామ్.,

ఉద్యోగం: ప్రముఖ టైర్ల కంపెనీలో సీనియర్ అసిస్టెంటు.

కుటుంబం: భార్య జయశ్రీ, కుమార్తె ఉత్తర, కుమారుడు సతీష్.

రచనా వ్యాసంగం: ఆకాశవాణి మద్రాసు, కడప కేంద్రాల ద్వారా కథలు, నాటికలు, ప్రముఖ వార, మాస పత్రికలలో కథలు; ముఖ్యంగా 1979 ఆంధ్రజ్యోతి దీపావళి కథల పోటీల్లో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ 'అగ్నినక్షత్రం'. ఆంధ్రజ్యోతి దినపత్రికలో 1981వ సంవత్సరం ప్రచురితమైన 'ఆశ్రయం' నవల; అడపా దడపా సినిమాలకు కథ, మాటలు వ్రాయడం.

—ఉపద్రష్ట సాయి, మద్రాసు

"వీడి వయసు ఆరు సంవత్సరాలు... మెంటల్లీ రిటార్డెడ్ బాయ్... మెదడు ఎదగలేదు. నడక రాలేదు. మాట రాలేదు. అన్నం తినడం పెద్ద సమస్య... నిత్య కృత్యాలన్నీ మనమే చెయ్యాలి. ఎంతో కష్టపడుతున్నాను మేష్టారు... ముఖ్యంగా నా భార్య... రాత్రింబవళ్ళు కష్టపడి ఆరోగ్యం పాడు చేసుకుంటోంది. సర్వెంట్సు... డబ్బు... ఈ సమస్యకు పనికి రారు మేష్టారూ..." అంటూ వుంటే భానుమూర్తి కంట్లో జీర కనిపించింది.

"ఒక్కొక్కప్పుడు వీడు ఎందుకు పుట్టాడా అనిపిస్తుంది. ఐ విష్ హి డైస్" అన్నాడు భానుమూర్తి.

"భానూ..." అని గట్టిగా అరిచి "నో... తప్పు... ఇంకెప్పుడూ అలా అనకు. పూయని చెట్టని భూమి ఎదుగు తున్న చెట్టును పడేస్తుందా..." అడిగారాయన. "భూమికి ఓర్పు వుంది. అలాగే మనకూ వుండాలి." అన్నారు.

తర్వాత మెల్లగా మెట్లు దిగి హాల్లో సోఫాలో కూర్చున్న సుజాతను దగ్గరికి పిలిచి, ఇద్దరినీ నిలబెట్టి—

"చూడండి... పరిస్థితులు ఎదురు తిరిగినప్పుడు బాధపడడం సహజమే. కానీ ధైర్యాన్ని వదలకూడదు. మీ బాబు మెదడు ఎదగకపోవడంతో పనికిరాకపోవడమే కాక మీకు భారమైనాడు. కానీ అది భారం అనుకుంటే భారం... కాదు అనుకుంటే కాదు...

"ఇందాక అన్నాడు భానుమూర్తి ఈ హాల్లో క్రోటను మొక్కలంటే తనకు ఇష్టమని. అవి కాయలు, ఫలాలు, పువ్వులు ఇవ్వవు. వాటికి సేవ చెయ్యాలి. నీళ్ళు పోయాలి. ఎదిగితే కత్తిరించాలి. కానీ ఆ శ్రమతో మీరు రాజీపడ్డారు వాటి అందం కోసం. అలాగే మీ బాబు ఎంతో అందంగా వున్నాడు. జీవితాన్ని మరో కోణం నుంచి చూడండి. వాడు పని కొచ్చినా, పనికి రాకపోయినా ప్రతి రోజూ పెరుగుతూ వుంటే ఆ పెరుగుదల మీకు ఆనందాన్నివ్వాలి. పళ్ళు, పూలు ఇచ్చే పెరట్లో మొక్క మీ అమ్మాయి అయితే, కేవలం అందంగా కనిపించే క్రోటను మొక్క అనుకోవాలి మీ అబ్బాయిని... మరెప్పుడూ అతను భారమనీ... బరువనీ అనుకోవద్దు" అన్నారు మేష్టారు.

అంతవరకూ అబ్బాయి మీదున్న ఒపీనియన్ మార్చుకోవాలనుకున్నారు ఆ దంపతులు.

అంతే కాదు... మేష్టారు చిన్నప్పుడు బళ్ళో మాత్రమే పాఠాలు చెప్పలేదు... జీవితంలో కూడా పాఠం చెప్పారనుకున్నాడు భానుమూర్తి. ●